ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 14.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ఈ రాత్రి ప్రసంగిస్తారు.
2. ప్రపంచంలో అస్థిరత, అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో, సంక్షోభాలను ఎదుర్కోవడానికి ఆత్మనిర్భరత అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఉద్ఘాటించారు.
3. భారత్ 100 గిగావాట్ల సోలార్ PV మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని సాధించిందని పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రల్హాద్ జోషి అన్నారు.
4. తెలుగు రాష్ట్రాలతో పాటూ, జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురైస్ అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది.

--------------------

**PREZ- ADDRESS**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రసంగం సాయంత్రం 7 గంటల నుంచి ఆకాశవాణి జాతీయ నెట్‌వర్క్ లో ప్రసారమవుతుంది. దూరదర్శన్ అన్ని ఛానెల్లలో హిందీలో ప్రసారం అనంతరం ఇంగ్లీష్ లో ప్రసారమవుతుంది. ఆ తర్వాత దూరదర్శన్ ప్రాంతీయ ఛానెల్లు ప్రాంతీయ భాషలలో ప్రసారం చేస్తాయి. ఆకాశవాణి ప్రాంతీయ భాషలలో రాత్రి 9 గంటల 30 నిమిషాలకు సంబంధిత ప్రాంతీయ నెట్‌వర్క్ లలో ప్రసారం చేస్తుంది.

**NSD**

-----------------------

**PM - INDEPENDENCE DAY**

రేపు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలోని ఎర్రకోట పై జాతీయ జెండాను ఎగురవేస్తారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా దేశం అడుగులు వేస్తున్నందున, "నయా భారత్" అనే ఇతివృత్తంతో ఈ యేడాది స్వాతంత్ర్య వేడుకలు జరగనున్నాయి. నిరంతరం వృద్ధి చెందుతున్న సుసంపన్న, సురక్షిత, సాహసోపేతమైన నయా భారత్ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగేందుకు ఈ వేడుకలు వేదికగా నిలుస్తాయి. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్ విజయాన్ని గుర్తుచేసేలా, ఈ యేడాది ఆహ్వాన పత్రికలపై ఆపరేషన్ సింధూర్ లోగోతో పాటు చీనాబ్ వంతెన గుర్తును కూడా ముద్రించారు. ఈ యేడాది వేడుకలకు వివిధ రంగాల నుంచి సుమారు ఐదు వేల మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించారు.

**NSD**

-----------------------

**JAISHANKAR - TOURISM**

ప్రపంచంలో అస్థిరత, అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో, ప్రపంచ సంక్షోభాలను ఎదుర్కోవడంలో ఆత్మనిర్భరత వైఖరి అవసరమని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఉద్ఘాటించారు. దేశ ఆత్మవిశ్వాసాన్ని పటిష్టం చేయడానికి, వికసిత్ భారత్‌కు పునాది వేయడానికి ఆత్మనిర్భరత కీలకమని డాక్టర్ జైశంకర్ అన్నారు.

**S/B – JAISHANKAR**

నిన్న ఢిల్లీలో జరిగిన టూరిజం ఫెయిత్ కాన్‌క్లేవ్‌లో మంత్రి మాట్లాడుతూ.... భారత్ ఒక నాగరికత గల దేశమని, కాల పరీక్షను తట్టుకుని తన సంస్కృతి, సంప్రదాయాలు,

వారసత్వాన్ని పెంపొందించుకున్న సమాజమని మంత్రి పేర్కొన్నారు. దేశం నిజమైన బలాలు తన ప్రజలు, వారి ఆత్మవిశ్వాసమేనని జయశంకర్ అన్నారు.

**NSD**

----------------------

**PANCHAYAT LEADERS - INDEPENDENCE DAY**

రేపు న్యూఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు 28 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుండి 210 మంది పంచాయతీ నాయకులు ప్రత్యేక అతిథులుగా హాజరవుతారు. ఈ ఏడాది ప్రత్యేక అతిథులలో గణనీయమైన సంఖ్యలో మహిళా పంచాయతీ నాయకులు ఉన్నారు. వీరంతా తమ గ్రామ పంచాయతీలలో మెరుగైన మౌలిక సదుపాయాలు, మెరుగైన ప్రజా సేవలు అందించారు. హర్ ఘర్ జల్ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ్ మిషన్ ఇంద్రధనుష్ వంటి ప్రధాన ప్రభుత్వ పథకాలను నిర్వహించడంలో ఈ ప్రత్యేక అతిథులు గణనీయమైన విజయాన్ని సాధించారని పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రత్యేక అతిథులకు అధికారిక సన్మాన కార్యక్రమం ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

----------------------

**PREZ-AMRIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో అమృత్ ఉద్యాన్ వేసవి వార్షికోత్సవాలను ప్రారంభిస్తారు. ఇది సెప్టెంబర్ 14 వరకు కొనసాగుతుంది. ప్రజల కోసం శనివారం నుంచి ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఉద్యాన్ తెరిచి ఉంటుంది. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29న అథ్లెట్లు, క్రీడాకారులకు అమృత్ ఉద్యాన్ లోకి ప్రత్యేక ప్రవేశం కల్పిస్తారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు కూడా ఈ ప్రత్యేక ప్రవేశం ఉంటుంది. నిర్వహణ కోసం అన్ని సోమవారాల్లో ఈ ఉద్యాన్ మూసి ఉంటుంది.

**NSD**

----------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------

## JOSHI- SOLAR GIGAWATT

భారత్ 100 గిగావాట్ల సోలార్ PV మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని సాధించింది. సౌర PV మాడ్యూల్స్ కోసం ఆమోదించిన నమూనాలు, తయారీదారుల జాబితా కింద భారత్ ఈ మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.... 2014లో కేవలం 2.3 గిగావాట్ల నుంచి, ప్రస్తుతం 100 గిగావాట్ల మైలురాయిని చేరుకుందని అన్నారు. తమ మంత్రిత్వ శాఖ బలమైన, స్వావలంబన సౌర తయారీ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తోందని మంత్రి ఉద్ఘాటించారు.

**NSD**

----------------------

## PM- SOALR PV MODEL

మన దేశ సౌర PV మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని , పర్యావరణ హిత ఇంధనం ప్రాచుర్యంలో చేసిన ప్రయత్నాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పోస్ట్ ను ఉటంకిస్తూ, ఇది స్వావలంబన దిశగా మరో మైలురాయి అని నరేంద్రమోదీ అన్నారు.

**NSD**

----------------------

## GOYAL-IP BUILDING

న్యూఢిల్లీ ద్వారకలోని మేధో సంపత్తి కార్యాలయంలో కొత్తగా విస్తరించిన ISA భవనాన్ని నిన్న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి  మాట్లాడుతూ... శతాబ్దాలుగా ఆవిష్కరణ మన దేశానికి ఒక బలమని, అలాగే ఇది సార్వభౌమత్వానికి చిహ్నమని అంటూ, ప్రపంచంలో భారత పురోగతికి ఆవిష్కరణ ఒక చోదక శక్తి అని అభివర్ణించారు. అభివృద్ధి చెందిన దేశాలలో, ఆవిష్కరణ, పరిశోధన, అభివృద్ధి ప్రాధాన్యతలుగా ఉన్నాయని, అవి వారి అభివృద్ధికి దారితీసినట్లు మంత్రి పేర్కొన్నారు. మేధో సంపత్తి పర్యావరణ వ్యవస్థ ఇప్పుడు అభివృద్ధికి కీలకమైనదిగా ప్రపంచం గుర్తిస్తుందని పియూష్ గోయల్ ఉద్ఘాటించారు.

**NSD**

-----------------------

**PREZ SINGAPORE DELEGATION**

సింగపూర్ ఉప ప్రధానమంత్రి గన్ కిమ్ యోంగ్ నేతృత్వంలోని మంత్రుల ప్రతినిధి బృందం నిన్న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.... అనిశ్చిత ప్రపంచ వాతావరణంలో కూడా భారత్-సింగపూర్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం వృద్ధి చెందుతోందని అన్నారు. భారత్-సింగపూర్ ద్వైపాక్షిక సంబంధాలకు 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ యేడాది ప్రారంభంలో ఆ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం పర్యటనను రాష్ట్రపతి గుర్తు చేసుకున్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సింగపూర్ బలమైన వైఖరిని ద్రౌపది ముర్ము ప్రశంసించారు.

**NSD**

-----------------------

**EVE. IMD- WEATHER**

తెలుగు రాష్ట్రాలతో పాటు జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, కోస్తా ఆంధ్రప్రదేశ్ లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే 5 రోజుల్లో ఉత్తరాఖండ్‌లో కూడా భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్‌లలో ఎల్లుండి వరకు భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో బీహార్‌లో, అలాగే ఈ నెల 19 వరకు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 17 వరకు ఒడిశాలో భారీ వర్షాలు కురుస్తాయని, రేపు, ఎల్లుండి పశ్చిమ మధ్యప్రదేశ్‌లో అతి భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

**EVE TELANGANA- RAIN**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్ సహా తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో నిన్న భారీ వర్షాలు కురిసాయి. నిన్న, ఈరోజు రాష్ట్రంలో రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం డైరెక్టర్ కె. నాగరత్న తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని బాలాపూర్‌లో నిన్న అత్యధికంగా 89 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మరోవైపు, భారీ వర్షాల నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు హై అలర్ట్ జారీ చేశారు.

**NSD**

-----------------------

**LAVROV-JAISHANKAR MEETING**

ఈ నెల 21న రష్యాలోని మాస్కోలో ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్, మన విదేశాంగ మంత్రి  డాక్టర్ ఎస్ జైశంకర్‌తో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక, అంతర్జాతీయ సహకారంలో పలు కీలక అంశాలను ఇరువురు మంత్రులు చర్చిస్తారు. అంతకుముందు జూలై 15న జరిగిన షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల సమావేశంలో

ఇరువురు మంత్రులు సమావేశమయ్యారు. గత నెలలో జరిగిన బ్రిక్స్ సదస్సులో కూడా ఇద్దరు మంత్రులు సమావేశమై సహకారం, పశ్చిమాసియా, బ్రిక్స్, SCO గురించి చర్చించారు. కాగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా భారత్ ను సందర్శించే అవకాశం ఉంది.

**NSD**

----------------------

**PREZ- ADDRESS**

President Droupadi Murmu will address the nation tomorrow on the eve of the 79th Independence Day. The address will be broadcast from 7 PM on the entire national network of Akashvani and telecast over all channels of Doordarshan in Hindi followed by the English version. Broadcast of the address in Hindi and English on Doordarshan will be followed by broadcast in regional languages by regional channels of Doordarshan. Akashvani will broadcast regional language versions at 9:30 PM on its respective regional networks.

**PREZ SINGAPORE DELEGATION**

A Ministerial delegation from Singapore led by Deputy Prime Minister and Minister for Trade and Commerce of Singapore, Gan Kim Yong called on President Droupadi Murmu at Rashtrapati Bhavan today. Welcoming the delegation to Rashtrapati Bhavan, the President noted that the India-Singapore Comprehensive Strategic Partnership is flourishing even in an uncertain global environment. She recalled the state visit of President Tharman Shanmugaratnam earlier this year on the occasion of the 60th anniversary of establishment of India-Singapore bilateral relations. She said that such regular interactions at the highest levels will provide continued momentum to the multifaceted ties. President Murmu appreciated the strong stand of Singapore against terrorism following the terror attack in Pahalgam. She stated that it is a matter of satisfaction that the partnership

is now also expanding into emerging areas of cooperation such as skilling, green economy, and FinTech.

**PM- SOALR PV MODEL**

Prime Minister Narendra Modi has lauded the remarkable achievement of India's Solar PV Module Manufacturing Capacity and efforts towards popularising clean energy. Quoting a post of New and Renewable Energy Minister Pralhad Joshi, Mr. Modi said that this is yet another milestone towards self-reliance. The Prime Minister said that it depicts the success of India's manufacturing capabilities and our efforts towards popularising clean energy. Mr. Joshi in a social media post highlighted that India has achieved a historic milestone, 100 Gigawatt Solar PV Module Manufacturing Capacity under the Approved List of Models and Manufacturers, which is a remarkable rise from just 2.3 Gigawatt in 2014.

**PM - INDEPENDENCE DAY**

The Nation will celebrate the 79th Independence Day on 15th of August with Prime Minister Narendra Modi leading the celebrations from the iconic Red Fort in Delhi. The Prime Minister will unfurl the National Flag and address the nation from the ramparts of the iconic monument. As the nation is making giant strides towards realising the Government’s vision of Viksit Bharat by 2047, the theme of this year’s celebrations is Naya Bharat. The celebrations will serve as a platform to commemorate the continuing rise of a prosperous, secure and bold Naya Bharat and provide renewed power to surge further ahead on the path to progress. The success of Operation Sindoor will be celebrated during the Independence Day Celebrations this year. Invitation cards are carrying the Operation Sindoor logo, as well as the water mark of Chenab bridge. Around five thousand special guests from different walks of life have been invited to witness the celebrations at Red Fort this year. These include Indian contingent of Special Olympics 2025, Winners of international sports events and Gold Medalists of Khelo India Para Games.

To promote patriotic fervor among citizens and to celebrate victory of Operation Sindoor, a number of band performances will be conducted pan-

India for the first time in the evening of Independence Day celebrations. The performances will be conducted by the bands of Army, Navy, Air Force, Indian Coast Guard, NCC, CRPF, ITBP, CISF, SSB, BSF, IDS, RPF and Assam Rifles at over 140 prominent locations throughout the country.

**LAVROV-JAISHANKAR MEETING**

Russian Foreign Minister Sergei Lavrov will hold a meeting with External Affairs Minister (EAM) Dr. S Jaishankar in Moscow on August 21, the Russian Foreign Ministry confirmed today. The two leaders will discuss key issues on bilateral agenda and key aspects of cooperation within international frameworks. The meeting follows National Security Advisor (NSA) Ajit Doval's recent visit to Moscow, where he met Russian President Vladimir Putin, Russia's First Deputy Prime Minister Denis Manturov and Russia's Secretary of the Security Council Sergei Shoigu.The upcoming meeting between EAM Jaishankar and Lavrov comes after their talks on the sidelines of the Shanghai Cooperation Organisation (SCO) Foreign Ministers' Meeting on July 15.The two ministers had also met on the sidelines of BRICS Summit last month and discussed bilateral cooperation, West Asia, BRICS and SCO.Russian President Vladimir Putin is also expected to visit India following an invitation from Prime Minister Narendra Modi.

**JOSHI- SOLAR GIGAWATT**

India has achieved a landmark milestone of 100 Gigawatt of solar PV module manufacturing capacity enlisted under the Approved List of Models and Manufacturers (ALMM) for Solar PV Modules. This achievement reflects the country's rapid progress in building a robust and self-reliant solar manufacturing ecosystem, aligned with the national vision of Atmanirbhar Bharat and the global imperative for clean energy transition. Highlighting this achievement, Union Minister of New and Renewable Energy Pralhad Joshi said that this is a remarkable rise from just 2.3 Gigawatt in 2014. He highlighted that his Ministry is building a robust, self-reliant solar manufacturing ecosystem. Mr. Joshi said that this achievement strengthens India's path towards Atmanirbhar Bharat and the target of 500 Gigawatt non-fossil capacity by 2030.

## JAISHANKAR - TOURISM

External Affairs Minister Dr S Jaishankar today stressed that Atmanirbharta is the mindset to deal with global turbulence as the world is living in a volatile and uncertain era. Dr Jaishankar emphasised that Atmanirbharta is also the basis to strengthen India's self-confidence, increase resilience, and to lay the foundation for Viksit Bharat. Speaking at Tourism Faith Conclave in Delhi, the Minister stated that India is a civilizational state, and a society that has withstood the test of time and nurtured its culture, traditions, and heritage. He highlighted that India's real strengths have been its people and their self-belief. The External Affairs Minister noted that those nations with a robust domestic demand have fared better and will continue to do so. He said a strong tourism is of immense value. He added that the practice of e-visas has made visiting India more pleasant. He said airports have doubled in the last decade and railways have undergone a sea change.

## EVE. IMD- WEATHER

The India Meteorological Department (IMD) has forecast very heavy rainfall over Jammu and Kashmir, Himachal Pradesh, East Madhya Pradesh, Vidarbha region and coastal Andhra tomorrow. It said heavy rainfall also likely over Uttarakhand during the next 5 days. IMD said that heavy rainfall is also likely in Punjab, Haryana, Chandigarh, Uttar Pradesh till Saturday. The weather agency also predicts heavy rainfall over Madhya Pradesh, Vidarbha and Chhattisgarh till 19th August, and in Bihar during the next two days. IMD said that heavy rainfall is expected over Odisha till 17th August with isolated very heavy rainfall over West Madhya Pradesh on Friday and Saturday.

## GOYAL-IP BUILDING

Union Commerce and Industry Minister Piyush Goyal today inaugurated the newly expanded ISA Building at the Intellectual Property Office in Dwarka, New Delhi. Speaking at the event, he said innovation has been India’s strength for centuries, calling it a symbol of sovereignty and a driver of the nation’s global progress. Mr. Goyal pointed out that in every

developed country, innovation, new ideas, research, and development have been priorities, and it is this focus that has led to their prosperity. The Minister stressed that the development of the country is riding on the shoulders of innovation and that the Intellectual Property ecosystem is now being recognised worldwide as a key enabler of growth. Talking to the media, Mr. Goyal said that it is a matter of great joy that country's Intellectual Property Ecosystem has received this new building and about 700 people will work in the building.

**EVE TELANGANA- RAIN**

Heavy rain lashed parts of Telangana state, including Hyderabad today under the impact of the low-pressure area in the Bay of Bengal, while the Hyderabad Meteorological Centre has issued a red alert for the entire state for two days. Director of the Meteorological Centre, K. Nagaratna, said a red alert has been issued today and tomorrow across Telangana. Red alerts of heavy to very heavy rain forecast in the districts of Sangareddy, Vikarabad, Medak, Medchal-Malkajgiri, Yadadri Bhuvanagiri, Khammam, Bhadradri Kothagudem, Bhupalpally, and Mulugu districts. An orange alert of heavy rain has been issued for several other districts.